క్లుప్తంగా

'కంటి వెలుగు' పరిశీలన



రెబ్బెనలో పరిశీలిస్తున్న జెడ్పీసీఈవో

భీమిని: కన్నెపల్లి, భీమిని మండలాల్లోని కంటి వెలుగు శిబిరాలను సోమవారం జెడ్పీ సీఈవో కాకిరాల నరేందర్ పరిశీలించారు. గ్రామాల్లో అవగాహన కల్పించి వినియోగించుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వైద్యులు, సిబ్బందిని ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి, ఎంపీవో సబ్దర్‌ఆలీ శాలువాలతో సన్మానించారు.
చెన్నూర్‌రూరల్: మండలంలోని నారాయణపూర్‌లో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ మంత్రి బాపు, జెడ్పీటీసీ మోతె తిరుపతి ప్రారంభించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి కృషి

మంచిర్యాలఅగ్రికల్చర్: మంచిర్యాల నియోజకవర్గంలో ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మాలెం మధు అన్నారు. జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ సమావేశం నిర్వహించారు. మంచిర్యాల నియోజకవర్గం నుంచి గత అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన మహమ్మద్ నాయిమ్ పాషను ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల నియోజకవర్గ పార్టీ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం చేసేందుకు చేరికలు చేపడుతామని, సమస్యలపై పోరాటాలు చేస్తామని తెలిపారు.

విద్యార్థులు ప్రణాళికతో చదవాలి

లక్సెట్టిపేట: విద్యార్థులు ప్రణాళికతో చదివితే మంచి ఉత్తీర్ణత సాధిస్తారని ఎంఈవో రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని క్రిష్ణవేణి పాఠశాలలో సోమవారం లీడ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. చదువుతో పాటు కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేరవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనర్ శ్రీనివాస్, తిరుపతి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, గౌరవాధ్యక్షుడు రమేష్‌చంద్, డైరెక్టర్లు తిరుపతి, రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌలుకు దేవాదాయ శాఖ భూములు

భీమిని: కన్నెపల్లి మండలంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి, శివాలయం దేవాదాయ భూములను సోమవారం కౌలుకు వేలం నిర్వహించినట్లు దేవాలయ అధ్యక్షుడు బండ కృష్ణమూర్తి తెలిపారు. ఈ సంవత్సరం దేవాలయానికి సంబంధించిన భూములను రైతులకు కౌలుకివ్వగా రూ.3లక్షల 10వేలు వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పుల్లూరి సురేఖ, ఆలయ కమిటీ సభ్యులు నరహరి, రాజయ్య, దాగం సురేష్, గంగ అశోక్ ఉన్నారు.

పనులు ప్రారంభం

వేమనపల్లి: ఇటీవల చామనపల్లికి చెందిన యువత తాత్కాలిక వంతెన లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు ఎట్టకేలకు చామనపల్లి పెద్ద వాగులో తాత్కాలిక వంతెన పనులు ప్రారంభమయ్యాయి. తాత్కాలిక వంతెన నిర్మాణంతో చామనపల్లితో పాటు బొమ్మెన మీదుగా జిల్లెడ, సూరారం గ్రామపంచాయతీలకు, చామనపల్లి మీదుగా నెన్నెల మండలానికి రాకపోకలు సుగుమం కానున్నాయి.

అనుమతి లేని నిర్మాణం కూల్చివేత

శ్రీరాంపూర్: నస్పూర్ షిర్కేలోని శ్రీ వేంకటేశ్వర ఆలయం ప్రాంగణంలో సింగరేణి అనుమతి లేకుండా నిర్మిస్తున్న షెడ్డును సింగరేణి ఎస్టేట్స్ సిబ్బంది కూల్చివేశారు. ఇక్కడి కాంప్లెక్స్ వెనుకాల ఉన్న స్థలంలో టెంపుల్ కమిటీలోని కొందరు షెడ్డు నిర్మిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో అధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఎస్టేట్స్ సిబ్బంది కూల్చివేశారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఎలాంటి పనులు చేయరాదని సూచించారు.

బీజేపీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్

నెన్నెల: మండల కేంద్రంలో సోమవారం శక్తి కేంద్ర ఇన్‌చార్జి సాంబమూర్తి అధ్యక్షతన కేంద్ర కార్నర్ మీటింగ్ నిర్వహించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు శైలేందర్‌సింగ్ తెలిపారు. నెన్నెల మండల 200, 201, 202 బూత్‌లలో శక్తి కేంద్ర ఇన్‌చార్జి బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, గ్రామప్రజలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర కోశాధికారి కాసిపేట శివాజీ, జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు, గొల్లపల్లి ఎంపీటీసీ బొమ్మెన హరీష్‌గౌడ్, నాయకులు పులుగం తిరుపతి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, నెన్నెల మండల ఇన్‌చార్జి కొయ్యల ఏమాజీ, మండల ఉపాధ్యక్షుడు గట్టు శివలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ధర్నా



బెల్లంపల్లి: ఎస్‌బీఐ ఎదుట ధర్నా చేస్తున్న కామ్రేడ్స్

బెల్లంపల్లి/రామకృష్ణాపూర్/తాండూర్/నస్పూర్/మందమర్రిరూరల్/మంచిర్యాలటౌన్: ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఎస్‌బీఐ బ్యాంకుల ఎదుట, ఎల్ఐసీ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టారు. మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని చూడటం ఏ మాత్రం సరికాదని విమర్శించారు. అదానీ లాంటి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న బీజేపీ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు పోరాటం సాగించాల్సిన సమయం ఆసన్నమైందని, అదానీపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసి జాయింట్ పార్లమెంటరీ కమిటీ ద్వారా విచారణ సాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో జిల్లా కేంద్రంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఖలీందర్ అలిఖాన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, మల్లయ్య, చాడా మహేందర్ రెడ్డి, దేవి పోచయ్య, రామకృష్ణాపూర్‌లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ, సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్, తాండూర్‌లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మామిడాల రాజేశం, మండల కార్యదర్శి సాలిగామ సంతోష్, నస్పూర్‌లో సీపీఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, బెల్లంపల్లిలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎం.వెంకటస్వామి, పట్టణ కార్యదర్శి డీ.ఆర్.శ్రీధర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సహాయ కార్యదర్శి



తాండూర్: ధర్నా చేస్తున్న సీపీఐ శ్రేణులు

బియ్యాల ఉపేందర్, మందమర్రిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్, పట్టణ కార్యదర్శి దుర్గరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నాయకులు



రామకృష్ణాపూర్: ధర్నా చేస్తున్న నాయకులు



మందమర్రిరూరల్: నిరసన తెలుపుతున్న నాయకులు

సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ఆందోళన



ఆందోళన చేస్తున్న పంచాయతీ కార్మికులు

మంచిర్యాలఅగ్రికల్చర్: పోడు భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాలివ్వాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో పోడు రైతులు, కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని ముంపు రైతులు, పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన, ధర్నా చేపట్టారు. జిల్లా కేంద్రంలో ర్యాలీ చేపట్టి అనంతరం అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వినతిపత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వ అటవీ సంరక్షణ చట్టం 2022 నియమాలు, సవరణలు రద్దు చేయాలని పోడు రైతులు డిమాండ్ చేయగా, పీఆర్సీ ప్రకారం వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్ల పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజ్, గోదావరి వరద పెరిగి ముంపు వల్ల వేమనపల్లి, కోటపల్లి, చెన్నూర్, జైపూర్ మండలాల్లో గత నాలుగు సంవత్సరాలుగా పంట భూములు మునిగి రైతులు నష్టపోతున్నారని ముంపు రైతులు వాపోయారు. నష్టపోతున్న రైతులకు పరిహారం అందించాలని, వరద ముంపు సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి లాల్‌కుమార్, ఏకేఎంఎస్ జిల్లా కార్యదర్శి తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు దొండ ప్రభాకర్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్, యూనియన్ జిల్లా అధ్యక్షుడు సాగర్, సుధాకర్, జిల్లా కార్యదర్శి చిన్నయ్య, ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి సంకె రవి, న్యూ డెమోక్రసీ నాయకులు, ముంపు రైతులు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై ఎంపీపీ ఆగ్రహం



భీమిని: మల్లీడి గ్రామంలోని పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు ఆలస్యంగా రావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో ప్రతి రోజు ప్రార్థనలు చేయించడం లేదని, ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడికి ఫోన్ చేసి తనిఖీలు చేపట్టి ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా చూడాలన్నారు. అనంతరం పక్కనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లగా టీచర్ లేకపోవడంతో సీడీపీవోకు ఫిర్యాదు చేశారు. ఆమె వెంట సర్పంచ్ బల్లం సంతోష్, స్థానిక నాయకులు ఉన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



మంచిర్యాలఅర్బన్: ప్రశంసా పత్రాలతో విద్యార్థులు



శ్రీరాంపూర్: మహేశ్‌ను అభినందిస్తున్న ఎస్సై



చెన్నూర్‌రూరల్: ఉపాధ్యాయులతో విద్యార్థులు

చెన్నూర్‌రూరల్: మందమర్రిలో నిర్వహించిన కరాటే పోటీల్లో చెన్నూర్ మండలంలోని బావురావుపేట గ్రామ సమీపంలోని ఆస్సిసి ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కరాటే మాస్టర్ మోయిన్ ఖాన్ తెలిపారు. బాలికల విభాగంలో కె.శివాని వెండి పతకం, ప్రేయుక్త కాంస్య పతకాలు సాధించారు. బాలుర విభాగంలో ఏ గ్రూపులో సవిత్రేష్ బంగారు, సాయిప్రజ్వల్ వెండి, మాన్విక్ శివ కాంస్య పతకాలు సాధించారు. బి గ్రూపు విభాగంలో సుఫియాన్ బంగారు, మహిదర్ వెండి, సోహన్ కళ్యాణ్ కాంస్య పతకం, సి గ్రూపు విభాగంలో అమన్ బంగారు పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు.
శ్రీరాంపూర్: మందమర్రి పట్టణంలోని సీఐఎస్ఎఫ్ బ్యారెక్స్‌లో ఆదివారం జరిగిన కరాటే పోటీల్లో సీసీసీకి చెందిన క్రీడాకారుడు పెద్దపల్లి మహేశ్ ప్రతిభ కనబరిచాడు. బ్లాక్ అండ్ బ్రౌన్ బెల్ట్‌లో గ్రాండ్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నట్లు మాస్టర్ పోచంపల్లి వెంకటేశ్, ఆవుల రాజనర్స్ తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థిని సోమవారం సీసీసీ నస్పూర్ ఎస్సై రవికుమార్ అభినందించారు.
మంచిర్యాలఅర్బన్: జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆర్‌బీహెచ్‌వీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మందమర్రిలో ఆదివారం నిర్వహించిన పోటీల్లో గిరిరాజ్, శ్రీలాస్య, మనోజ్, నిష్య గోల్డ్ మెడల్స్, కావేరి, శ్రావ్య, లాస్య, నాగమధు, సిల్వర్ మెడల్స్ సాధించారు. పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వరూప, ఉపాధ్యాయురాలు రీణారాణిదాస్, కరాటే మాస్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి ప్రజావాణి'



నెన్నెల: ప్రజావాణిలో పాల్గొన్న ఆర్డీవో



భీమారం: పాల్గొన్న జిల్లా శిశుసంక్షేమ అధికారి



చెన్నూర్‌రూరల్: వినతిపత్రం ఇస్తున్న విలేకరులు

నెన్నెల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఆర్డీవో శ్యామలాదేవి పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజావాణిలో తప్పకుండా పాల్గొనాలని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో నరేష్, ఏఈవో రాంచందర్, ఏపీఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

చెన్నూర్‌రూరల్: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానిక విలేకరులు ఎంపీడీవో టి.శ్రీనివాస్‌కు, డీటీ వెంకటేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. చెన్నూర్ పట్టణ శివారులోని 863సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా హద్దులు ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని కోరారు. ప్రజావాణిలో ఏవో కవిత, ఐకేపీ ఏపీఎం ప్రమీల, ఈజీఎస్ ఏపీవో గంగాభవాణి, ఏఈ పీఆర్ శివ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మూడు మండలాల్లో దరఖాస్తులు నిల్

భీమిని: కన్నెపల్లి మండలకేంద్రంలో ప్రజావాణి నిర్వహించగా జెడ్పీ సీఈవో కాకిరాల నరేందర్ పాల్గొన్నారు. భీమినిలో ఎంపీవో సబ్దర్‌ఆలీ పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ రాంచందర్, లక్ష్మీరాజయ్య, ఎంపీడీవో రాధాకిషన్, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.
వేమనపల్లి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో బాపురావు ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు ఒకరిద్దరు తప్పా, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ, విద్యుత్ శాఖ కింది స్థాయి సిబ్బంది మాత్రమే హాజరయ్యారు. ఎలాంటి అర్జీలు రాలేదు.
భీమారం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన కరువైంది. ఈ మేరకు జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఇందులో ఎంపీడీవో శ్రీనివాస్‌తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అగ్నిమాపక పరికరాలపై అవగాహన



శ్రీరాంపూర్: మాట్లాడుతున్న సంతోశ్‌కుమార్



రామకృష్ణాపూర్: మాట్లాడుతున్న అధికారులు

రామకృష్ణాపూర్: మందమర్రి ఏరియాలోని ఆర్‌కే1ఏ గనిపై సోమవారం అగ్నిమాపక పరికరాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు అగ్నిమాపక పరికరాలను ఎలా వినియోగించాలనే విధానంపై స్పష్టతనిచ్చారు. కార్యక్రమంలో గని యాక్టింగ్ మేనేజర్ జయంత్‌కుమార్, ఇంజినీర్ సతీష్, పిట్ కార్యదర్శులు భిక్షపతి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

శ్రీరాంపూర్: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సార్పీ 3గని మేనేజర్ ఎస్.సంతోశ్‌కుమార్ తెలిపారు. గనిపై సోమవారం అగ్నిమాపక పరికరాలు, వ్యవస్థ భద్రతపై అవగాహన తనిఖీ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదరహిత సంస్థగా తీర్చిదిద్దడం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషిచేయాలన్నారు. అనంతరం రెస్క్యూ స్టేషన్ ఇన్‌చార్జి రాంమోహన్‌రావు మాట్లాడుతూ అగ్నిమాపక పరికరాలను ఎప్పుడు అందుబాటులో ఉంచుకోవాలో, ప్రమాదాలను ఎలా నివారించవచ్చో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గని రక్షణాధికారి చంద్రముర్కు, పిట్ ఇంజనీర్ ప్రేంకుమార్, వెంటిలేషన్ అధికారి అరుణ్‌కుమార్, టీబీజీకేఎస్ పిట్ సెక్రెటరీ రిక్కుల గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడో అభియాన్



జెండా ఆవిష్కరిస్తున్న డీసీసీ అధ్యక్షురాలు సురేఖ

మంచిర్యాలటౌన్: రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందడంతో పాటు, అభివృద్ధి సాధ్యమవుతుందని మంచిర్యాల డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. జిల్లా కేంద్రంలోని 4, 17వ వార్డుల పరిధిలో గల చున్నంబట్టి వాడలో సోమవారం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చున్నంబట్టి వాడలోని ఇంటింటికీ వెళ్లి పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంతో పాటు, మంచిర్యాల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ పూదరి సునిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, పూదరి ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్

శ్రీరాంపూర్: నస్పూర్ మండలంలోని 18వ వార్డులో కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే అభివృద్ధిని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గంలో కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్, ఆడెపు శ్యామల తదితరులు పాల్గొన్నారు.

'రక్తదానంలో కార్మికులు ముందంజ'



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న త్యాగరాజు

శ్రీరాంపూర్: రక్తదానం చేయడంలో సింగరేణి కార్మికులు ఇతరుల కంటే ముందున్నారని శ్రీరాంపూర్ ఏరియా ఇన్‌చార్జి జీఎం త్యాగరాజు తెలిపారు. వీటీసీలో శిక్షణ పొందుతున్న యువ కార్మికులు సోమవారం ఆర్కే 8 డిస్పెన్సరీలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ వీటీసీలో శిక్షణ తీసుకున్న చాలా మంది ఇలానే రక్తదానం చేస్తున్నారన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎంతో తృప్తి ఉంటుందన్నారు. ఆపత్కాలంలో ప్రాణాలు కాపాడటంతో రక్తదాతలు ముందుంటున్నారన్నారు. కంపెనీ బొగ్గు ఉత్పత్తితో పాటు సామాజిక బాధ్యతలో కూడా ముందుంటుందన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో ఏరియా డీవైసీఎంఓ డాక్టర్ రమేశ్‌బాబు, ఎంవీటీసీ మేనేజర్ కల్లూరి వెంకట రామారావు, హెల్త్ ఆఫీసర్ లోక్‌నాథ్‌రెడ్డి, వీటీసీ శిక్షకులు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సజావుగా టీసీసీ పరీక్షలు

మంచిర్యాలఅర్బన్: జిల్లా కేంద్రంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో సోమవారం టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ)పరీక్షలు మూడో రోజు సజావుగా సాగాయి. 335మంది విద్యార్థులకు గాను 154మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను డీఈవో వెంకటేశ్వర్లు పరిశీలించారు.

ఉపన్యాస పోటీల్లో ప్రతిభ

శ్రీరాంపూర్: వరంగల్‌లోని నీట్‌లో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీల్లో నస్పూర్‌కు చెందిన శ్రీపతి పవన్‌చంద్ర ప్రథమ స్థానం సాధించాడు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ హాస్యనటుడు ఆలీ చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. విద్యార్థిని పౌరహక్కుల నాయకులు రాజ్‌గోపాల్‌తో పాటు పలువురు అభినందించారు.

ఆర్థికసాయం అందజేత

దండేపల్లి: మండలంలోని చింతపల్లికి చెందిన నిరుపేద యువతీ సంధ్యారాణి వివాహానికి ఎంపీపీ శ్రీనివాస్, అతడి మిత్రులు, గ్రామస్తులు సోమవారం రూ.40వేల ఆర్థికసాయం అందించారు.

తనిఖీ బృందం సందర్శన

దండేపల్లి: మండలంలోని ద్వారక ఉన్నత పాఠశాలను మూల్యాంకనం తనిఖీ బృందం సభ్యులు సోమవారం సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులకు నిర్వహించిన ప్రయోగాలు, ప్రాజెక్టులు, పుస్తక సమీక్షా, వ్రాత అంశాలు, నూతన ప్రశ్నల తయారీ, విద్యార్థులు రాసిన పరీక్షలు, వేసిన మార్కులను పరిశీలించారు.

షాదిఖానా భూ ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

బెల్లంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని షంషీర్‌నగర్‌లో ఆక్రమణకు గురైన షాదిఖానా భూమిని స్వాధీనం చేసుకుని అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బెల్లంపల్లి ముస్లీం మైనార్టీ నాయకులు కలెక్టర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి గౌస్, అమానుల్లా ఖాన్, అజీజ్ పాల్గొన్నారు.

ప్రతాప్‌కు అభినందన

మంచిర్యాలఅర్బన్: ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ చైర్మన్‌గా కవి, రచయిత కత్తిమండ ప్రతాప్ ఎంపికకావటంపై శ్రీ శ్రీకళావేదిక జాతీయ కార్యదర్శి భాగ్యలక్ష్మి అభినందించారు. శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ప్రతాప్ సారధ్యంలో గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సమాచారం

19న క్రికెట్ టోర్నమెంట్

మంచిర్యాలటౌన్: పాతమంచిర్యాల క్రికెట్ క్లబ్ (ఓఎంఎస్‌సి) ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుంచి బొలిశెట్టి హన్మంతు పటేల్ స్మారకార్థం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బొలిశెట్టి కిషన్, యర్రం ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాతమంచిర్యాలలో నూతనంగా మున్సిపల్ స్థలంలో ఏర్పాటు చేసిన స్టేడియంలో ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.రెండు వేలుండగా, విన్నర్స్‌కు రూ. 60వేలు, రన్నర్స్‌కు రూ.30వేల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 18వ తేదీలోపు టోర్నమెంట్ ఆర్గనైజర్స్‌కు పాల్గొనే టీంలు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9959128493, 9030422722, 99082 62149 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

రేపు రక్తదాన శిబిరం

చెన్నూర్: తలసేమియా వ్యాధి గ్రస్తులు, దీర్ఘకాలిక రోగులు, అత్యవసర సేవల కోసం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15బుధవారం చెన్నూర్‌లోని పాత వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌దేశ్ పాండే తెలిపారు. శిబిరాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఆర్డీవో వేణు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రక్తదాతలు, యువకులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు పాల్గొని రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు.